ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 11.05.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. సోమనాథ్ ఆలయం అచంచలమైన విశ్వాసానికి, దైవత్వానికి నిలయమని, ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

2. తమతో కలిసి రావాలన్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపును స్వాగతిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

3. ఖరీఫ్ లో ఎరువుల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు.

4. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఈరోజు, రేపు తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

**ప్రధానమంత్రి – సోమనాథ్**

సోమనాథ్ అమృత్ పర్వ్ సందర్భంగా, మొదటి జ్యోతిర్లింగమైన సోమనాథ్ మహాదేవ ఆలయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యేక మహాపూజ నిర్వహించారు. అనంతరం ధ్వజారోహణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ

సందర్భంగా బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగించారు. సోమనాథ్ ఆలయం అచంచలమైన విశ్వాసానికి, దైవత్వానికి నిలయమని, దేశం శాశ్వత ఆత్మకు పవిత్ర చిహ్నమని కొనియాడారు.ఈ చారిత్రాత్మక ఘట్టం దేశ సాంస్కృతిక పునరుజ్జీవనానికి పునాది అని ఉద్ఘాటించారు.

**బైట్ ... ప్రధానమంత్రి మోదీ, సోమనాథ్**

(ఎన్ ఎస్ డి)

**సీఎం - ఇష్టాగోష్టి....**

తమతో కలిసి రావాలన్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపును స్వాగతిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈరోజు ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. నిన్న హైదరాబాద్ లో జరిగిన ప్రధాన మంత్రి అధికారిక కార్యక్రమంలో పాల్గొన్నానని, ఆయన పిలుపులో రాజకీయాలకు తావులేదని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమంలో కేంద్రంతో కలిసి వెళ్లేందుకు తనకు అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. వికసిత్ భారత్‌లాగే విజన్ 2047 సాధనకు, 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ అందుకునేందుకు కేంద్రంతో కలిసి నడుస్తామన్నారు. కేంద్రం, రాష్ట్రాలు ఇచ్చిపుచ్చుకునే ధోరణితో ముందుకెళ్లాలని తెలిపారు. తమ పార్టీలు, సైద్ధాంతిక సిద్ధాంతాలు వేరైనా.. అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తామన్నారు.

**(డెస్క్)**

**దామోదర - సనత్ నగర్ టిమ్స్ ....**

రోగులకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందించేలా సనత్‌నగర్ టిమ్స్ ను తీర్చిదిద్దాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు.

సనత్‌నగర్ టిమ్స్ లో జరుగుతున్న వైద్య సేవల ట్రయల్ రన్‌పై మంత్రి సమీక్ష నిర్వహించారు. ట్రయల్ రన్‌లో భాగంగా అందిస్తున్న వైద్య సేవల వివరాలను, ఎదురవుతున్న ఇబ్బందులు, లోపాలను అధికారులు మంత్రికి వివరించారు. ట్రాయల్ రన్ లో ఎదురైన సమస్యలను అధిగమించి, సనత్‌నగర్ టిమ్స్ ను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ కార్డియాక్ కేర్, సెంటర్ ఆఫ్ ఎక్స లెన్స్ ఫర్ ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంటేషన్‌గా తీర్చిదిద్దాలని మంత్రి సూచించారు. మెడికల్ సర్వీసెస్‌తో పాటు సానిటేషన్, సెక్యూరిటీ వంటి నాన్ మెడికల్ సర్వీసెస్ విభాగాలు కూడా పటిష్టంగా ఉండాలని మంత్రి ఆదేశించారు.

(డెస్క్)

**విద్యా వారోత్సవాలు**

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు నుండి 17 వరకు విద్యా వారోత్సవాల ను నిర్వహిస్తోంది. ఈ సాయంత్రం ఎల్ బి స్టేడియంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా వారోత్సవాలను ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరపనున్నారు. ప్రభుత్వం విద్యా రంగంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, నూతన ఆవిష్కరణలు, విద్యార్థుల ప్రతిభను ప్రదర్శిస్తూ సభా ప్రాంగణంలో ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, ఇతర ప్రముఖులు ఈ ప్రారంభోత్సవ సభలో పాల్గొంటారు.

(డెస్క్)

**అడ్లూరి లక్ష్మణ్**

ప్రభుత్వ విద్యాసంస్థల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. జగిత్యాల జిల్లా, కుమ్మరిపల్లి మోడల్ స్కూల్లో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చేసుకుని విద్యతో పాటు ఇతర రంగాల్లోనూ ప్రతిభ కనబరచాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందించాలనే లక్ష్యంతో ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు అడ్లూరి లక్ష్మణ్ పేర్కొన్నారు.

పిటీసీ, జగిత్యాల

**ఖరీఫ్ ఎరువులపై తుమ్మల సమీక్ష**

రాష్ట్ర వ్యాప్తంగా ఖరీఫ్ సీజన్ లో ఎరువుల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, మార్కెటింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. సాంప్రదాయ యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా వాడకాన్ని ప్రోత్సహించాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ వ్యవస్థను ఆధునీకరించే దిశగా కొహెడ సమగ్ర మార్కెట్ నిర్మాణ పనులు తుది దశలోకి చేరుకున్నాయని మంత్రి తెలిపారు.

(డెస్క్)

**రాజన్న సిరిసిల్ల - ఆది శ్రీనివాస్**

ప్రతి ఒక్కరికి కార్పోరేట్ స్థాయి విద్యను అందించాలనేది ప్రజా ప్రభుత్వం లక్ష్యమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. విద్యా వారోత్సవాలలో బాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో బాలికల ఉన్నత పాఠశాలలో విద్య వారోత్సవాలను ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...

బైట్ ... ఆది శ్రీనివాస్

పిటిసి, పిటీసీ

**పెట్రోలియం శాఖ పిలుపు**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు పెట్రోల్, డీజిల్ వినయోగాన్ని తగ్గించి ప్రజా రవాణాకు ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్ర పెట్రోలియం శాఖ సూచించింది. సరకు రవాణా కోసం రైల్వేస్ ను, అవకాశం ఉన్న చోట ఈవీల వాడకాన్ని పెంచుకోవాలని పేర్కొంది. ఇంధనాన్ని ఆదా చేసేందుకు అన్ని విధాలుగా కృషి చేసి ఆర్థిక భారాన్ని తగ్గిద్దామని పిలుపునిచ్చింది. అయితే పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరాలో ప్రస్తుతం ఎలాంటి కొరత లేదని పెట్రోలియం శాఖ సంయుక్త కార్యదర్శి సుజాతా శర్మ తెలిపారు.

(పిఐబి)

**సీఎం - పోక్సో కేసు**

కేంద్రమంత్రి బండి సంజయ్ తనయుడు భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో వెంటనే విచారణ చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈనెల 8నే ఫిర్యాదు వస్తే ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని డీజీపీ సీవీ ఆనంద్‌ను ప్రశ్నించారు. అప్పటికే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్లలో సిబ్బంది నిమగ్నమై ఉన్నారని డీజీపీ తెలిపారు. కేసు వివరాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు. సమగ్ర విచారణకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని రేవంత్ ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో డీజీపీ సీవీ ఆనంద్ చర్యలకు ఉపక్రమించారు. బండి భగీరథ్ కేసు దర్యాప్తు పర్యవేక్షణ బాధ్యతలను కూకట్‌పల్లి డీసీపీ రుతురాజ్‌కు అప్పగించారు.

(డెస్క్)

**రాంచందర్ రావు**

బండి భగీరథ్‌పై నమోదైన కేసు వ్యవహారంపై బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు స్పందించారు. ఈ వివాదంతో భారతీయ జనతా పార్టీకి ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. చట్టం ముందు అందరూ సమానమేనని, ఈ కేసులో చట్టం తన పని తాను చేసుకుపోతుందని అన్నారు. అసలేం జరిగిందనే అంశంపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని ఆయన కోరారు.

(డెస్క్)

**సిరిసిల్ల - సమ్మర్ క్యాంపులు**

విద్యార్థుల్లోని నైపుణ్యాలను వెలికితీసి వారి సామర్థ్యాన్ని పెంపొందించేందుకు సమ్మర్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ తెలిపారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ సమ్మర్ క్యాంపులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సిరిసిల్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంపు ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.

**బైట్... కలెక్టర్ గరిమ అగర్వాల్**

పిటిసి, సిరిసిల్ల

**జూపల్లి**

రైతు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర కల్పించి, అన్నదాతల శ్రేయస్సును కాపాడటమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. యాసంగి సీజన్‌కు సంబంధించిన వరి, మొక్కజొన్న కొనుగోళ్లపై నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి మంత్రి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సమీక్ష నిర్వహించారు.

పిటీసీ, నాగర్ కర్నూల్

**వరంగల్ - కొండా సురేఖ ......**

విద్యార్థులు చదువుతో పాటు తమకు ఇష్టమైన అన్ని రంగాలలోనూ రాణించాలని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. విద్యార్థుల ఆసక్తి, అభిరుచులను గుర్తించి తల్లిదండ్రులు తదనుగుణంగా వారికి సహకారాన్ని అందించాలన్నారు. ప్రజా

పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వరంగల్ లో నిర్వహించిన విద్యా వారోత్సవాల్లో మంత్రి పాల్గొన్నారు.

పిటిసి, వరంగల్

**ఆసిఫాబాద్ – కలెక్టర్**

ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడంతో పాటుగా, విద్యార్థినులకు మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె. హరిత చెప్పారు. రెబ్బెన మండలం గంగాపూర్ కేజీబీవీలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే కోవలక్ష్మితో కలిసి కలెక్టర్ శంకుస్థాపన చేశారు.

పిటీసీ, ఆసిఫాబాద్

**వాతావరణం**

తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఈరోజు, రేపు తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఎల్లుండి పొడి వాతావరణం ఏర్పడనుందని పేర్కొంది.

(డెస్క్)